APTEL/2009/29308


స్నేహిత
# ఎక్స్‌ప్రెస్
నిజం దాగదు.. వార్త ఆగదు
తెలుగు దినపత్రిక

బుధవారం 9-07- 2025

సంపుటి : 16 | సంచిక : 224 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 4 | వెల : రూ. 4

epaper.expresstelugudaily.com

## 67 మందిని రక్షించిన కుక్క



- హిమాచల్ ప్రదేశ్‌లోని మండి ప్రాంతంలో ఘటన

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** వరదలతో సర్వస్వం కోల్పోతున్న హిమాచల్ ప్రదేశ్‌లో ఒక కుక్క తన అరుపుతో 67 మంది ప్రాణాలను కాపాడి ప్రశంసలు పొందుతోంది. భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. అక్కడ సియతి అనే గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు నరేంద్ర మాట్లాడుతూ.. "మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే, ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల ఇండ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో మా ఇండ్లన్నీ దానికింద నేలమట్టమయ్యాయి.' అని ఆయన తెలిపారు.

# క్రిటికల్ మినరల్స్‌ను కాపాడుకోవాలె




**వాటిని ఏ ఒక్క దేశానికీ సొత్తుగా మారనీయొద్దు ● బ్రిక్స్ దేశాలకు మోడీ పిలుపు ● పర్యావరణ పరిరక్షణకు సంపన్న దేశాలు మరిన్ని నిధులివ్వాలని సూచన ● 'బిక్స్' కూటమిని పునర్నిర్వచించేందుకు భారత్ కృషిచేస్తుందని చెప్పిన ప్రధాని**

**రియో డి జెనీరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అత్యాధునిక సాంకేతిక సాధనాల తయారీలో కీలకమైన ఖనిజాలను (క్రిటికల్ మినరల్స్) ఏ దేశమూ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోకుండా అడ్డుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. వాటిని ఇతరులపై ఆయుధాలుగా ఉపయోగించుకునే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. ఆ ఖనిజాల సరఫరా గొలుసులను ఏర్పాటుచేసుకునేందుకు కలిసికట్టుగా కృషిచేయాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. బ్రెజిల్ దేశ నగరమైన రియో డి జనీరోలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా 'బహుళ పక్షవాదం, ఆర్థిక వ్యవహారాలు, కృత్రిమ మేధ'పై బ్రిక్స్ ఏర్పాటుచేసిన సమావేశంలో మోడీ ప్రసంగించారు. క్రిటికల్ మినరల్స్ రంగంలో చైనా జిత్తులమారి విధానాలను అవలంబిస్తోందని, ఆ ఖనిజాల ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని కొంతకాలంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధాని తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు), బ్యాటరీ స్టోరేజ్, డ్రోన్ల వంటి అత్యాధునిక సాంకేతిక ఉత్పత్తుల తయారీలో కీలకమైన లిథియం, నికెల్, గ్రాఫైట్ వంటి ఖనిజాలను క్రిటికల్ మినరల్స్ గా పిలుస్తారు.

### భారత్ లో 'ఏఐ ఇంపాక్ట్ సదస్సు'

రోజువారీ కార్యకలాపాల్లో కృత్రిమ మేధ(ఏఐ) వినియోగంతో జీవితం బాగా మెరుగవుతుందని.. అదే సమయంలో అది దుర్వినియోగమయ్యే ప్రమాదం కూడా ఉందని మోడీ హెచ్చరించారు. డిజిటల్ కంటెంట్ వాస్తవమో కాదో ధ్రువీకరించుకునేందుకు అంతర్జాతీయ ప్రమాణాలను రూపొందించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇదే ప్రధానాంశంగా తీసుకుని వచ్చే ఏడాది భారత్ లో 'ఏఐ ఇంపాక్ట్ సదస్సు'ను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రధాని ప్రకటించారు.

### గ్లోబల్ సౌత్కు మరింత చేయూతనిద్దాం..

గ్లోబల్ సౌత్ దేశాలకు బ్రిక్స్‌పై కొన్ని అంచనాలు, ఆశలున్నాయని వాటిని నెరవేర్చేందుకు అందరమూ కలిసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. బ్రిక్స్ శాస్త్ర పరిశోధనల భాండాగారం ఏర్పాటును కూడా మోడీ ప్రతిపాదించారు.

### పర్యావరణ రక్షణ సంపన్న దేశాల ప్రత్యేక బాధ్యత..

పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు, ప్రస్తుత ఆర్థిక వనరుల లభ్యతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన ప్రత్యేక, ముఖ్యమైన బాధ్యత అభివృద్ధి చెందిన దేశాలపై ఉందని మోడీ అన్నారు. అందుకోసం ధనిక దేశాలు మరిన్ని నిధులు కేటాయించాలని పిలుపునిచ్చారు. వాతావరణంలో ప్రతికూల మార్పుల వల్ల ఆహార, ఇంధన, ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్న దేశాలకు అండగా నిలవాలన్నారు.

ఈవోలపై దాడులు సహించం..

## ఆక్రమణదారులపై 'పీడీ' పెడ్తం

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక**



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో దేవుడి భూములు రక్షించే ఈవోలపై దాడి చేస్తే ఊరుకోబోమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. దేవాలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెడతామని స్పష్టం చేశారు. భద్రాచలం రామాలయ భూములు ఏపీలోని పురుషోత్తపట్నంలో కబ్జాకు గురవుతుండగా మంగళవారం అడ్డుకున్నఈవో రమాదేవిపై ఆ గ్రావుస్థులు దాడి చేసిన ఘటనపై మంత్రి సురేఖ స్పందించారు. ఈవో రమాదేవిపై దాడికి పాల్పడటం సహేతుకం కాదన్న మంత్రి ఆమెను ఫోన్‌లో పరావుర్శించారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని సవుస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఘటన పూర్వాపరాలు మంత్రికి ఈవో వివరించగా, దేవాదాయ శాఖ నుంచి అన్ని విధాలుగా అండగా ఉంటామనీ, వైద్యుల సూచన మేరకు చికిత్స పొందాలని సూచించారు. ఇదిలా ఉండగా, భద్రాచలం శ్రీసీతారావుచంద్రస్వామికి ఏపీలోని పురుషోత్తపట్నంలో భూములున్న విషయం విదితమే. ఆ భూమిలో అనుమతి లేకుండా భవన నిర్మాణ పనులు చేపడుతుండటంతో భద్రాచలం దేవస్థాన సిబ్బంది దాన్ని అడ్డుకునే క్రమంలో ఆ గ్రావుస్థులతో తరచూ ఘర్షణ జరుగుతోంది. ఏపీ, తెలంగాణలో భద్రాద్రి రాముడికి సుమారు 1300 ఎకరాల భూమి ఉండగా, అందులో అల్లూరి సీతారావురాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోనే గరిష్టంగా 889.5 ఎకరాలు ఉంది. పురుషోత్తపట్నంలోని భూమి ఎక్కువ భాగం ఆక్రవుణకు గురైంది. కోర్టు తీర్పు ప్రకారం ఈ భూమిపై దేవస్థానానికి హక్కులు లభించాయి. అయినా, ఈ గ్రామంలో నిర్మాణ పనులు చేపడుతున్నారనే సమాచారం అందుకున్న ఆలయ సిబ్బంది ఈవో రమాదేవి సారథ్యంలో అక్కడికి చేరుకుని రాముడి భూమిలో అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణం చేయొద్దని అడ్డుకున్నారు. ఈవో, దేవస్థాన సిబ్బంది అభ్యంతరాలు వినకుండా స్థానికులు ఈవోపై దాడి చేశారు.


కేంద్ర మంత్రులకు వినతులు..

# యూరియా సకాలంలో సప్లై చేయండి

**దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా కోటాను మా అవసరాలకు అనుగుణంగా పెంచాలె**

**కేంద్ర మంత్రి నడ్డాకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

**మామునూరుకు ఆర్థిక సాయం చేయాలని పీయూష్ గోయల్‌కు విజ్ఞప్తి**

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జెపి నడ్డాకు సీఎం ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా కోటా పెంచాలని పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో సీఎం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గాను కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం, సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలోఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జూలై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా జరిగిందని వివరించారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ సరైన విధంగా రేక్‌లను కేటాయించడం లేదనీ, వెంటనే వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు.

### మామునూరుకు ఆర్థిక సాయం చేయండి..
### పీయూష్ గోయల్‌కూ విజ్ఞప్తి

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో సీఎం భేటీ అయ్యారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ.596.61 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. స్మార్ట్ సిటీకి అవసరైమెన నీటి సరఫరా విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సాయం చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

## ఆగస్టు 13న 'దివ్యాంగుల మహాగర్జన'

**మహాగర్జనకు మద్దతు కోరుతూ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ**

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పింఛన్లను పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రంగా విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణకు సిద్ధమైనట్లు ఆయన ప్రకటించారు. హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్‌లో 'ఛలో దివ్యాంగుల మహాగర్జన' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును కలిసి తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ... దివ్యాంగుల సమస్యలపై ప్రతిపక్షాలు కూడా సరిగా స్పందించకపోవడం వల్లే తాము ప్రత్యక్ష పోరాటానికి దిగుతున్నామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి మద్దతు కోరుతున్నట్లు వివరించారు. 'మహాగర్జన'కు సన్నాహకంగా ఈ నెల 13 నుంచి అన్ని జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే హామీ ఇచ్చిందో అదే ఎల్బీ స్టేడియంలో మహాగర్జన సభ పెట్టి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తామని అన్నారు. దీంతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు రాజకీయంగా అవకాశం కల్పించేందుకు ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మంత్రి పదవుల అంశం నా పరిధిలో లేదు



**మీడియాతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చిట్‌చాట్**

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రజా సవుస్యలపై చర్చించాలంటే అసెంబ్లీ ఉందనీ అక్కడికి రాకుండా ఎక్కడ పడితే చర్చకు రావాలని మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈనెల 15లోగా కొత్త డీసీసీ కమిటీలు వస్తాయనీ, వీటి కోసం సీనియర్ ఇన్‌చార్జిలను నియమించినట్లు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ప్రజా సవుస్యలపై చర్చకు రావాలన్న మాజీ మంత్రి కేటీఆర్ సవాల్‌పై స్పందిస్తూ తాను స్పందించే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్షాలకే ఎక్కువ సమయం ఇచ్చామనీ, అయినా మాట్లాడకుండా అక్కడికి రా.. ఇక్కడికి రా చర్చిద్దాం అంటూ సవాల్ విసరడం వారి చేతగానితనానికి నిదర్శనవున్నారు. డీసీసీ కమిటీల నియామక ప్రక్రియ పూర్తయ్యాక డీసీసీ అధ్యక్షుల నియామకం ఉంటుందనీ, ఇందుకోసం ఏఐసీసీ అబ్జర్వర్లు త్వరలో రాష్ట్రానికి వస్తారనీ, ఈనెల చివరి వరకు అన్ని కమిటీలు పూర్తవుతాయని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నది తమ పార్టీ ఆలోచన అనీ, ఈ దిశగా న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నామని చెప్పారు.

## నేనొచ్చిన.. మీరెక్కడ?

**రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధమంటూ ప్రెస్ క్లబ్‌కొచ్చిన బీఆర్ఎస్ నాయకుడు**

**సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ప్రాంతంలో పార్టీ శ్రేణుల హంగామా**

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చర్చకు తానూ సిద్ధమంటూ సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌కు చేరుకున్నారు. గత వారం రోజులుగా సవాల్ ప్రతి సవాళ్ల నడుమ నేను వస్తున్న మీరు సిద్ధమేనా? అంటూ చెప్పినట్లుగానే ఆయన నేరుగా మంగళవారంనాడు ప్రెస్ క్లబ్‌కు బయలుదేరి వెళ్లారు. కేటీఆర్ వెంట పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీకి చేందిన కీలక నేతలంతా ప్రెస్‌క్లబ్‌కు తోడుగా వెళ్లారు. వారికి సంఘీబావంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున సోమాజీగూడ చేరుకొని జై తెలంగాణ, జై బీఆర్ఎస్, జై కేసీఆర్, జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. దీంతో సోమాజీగూడ ప్రెస్ క్లబ్, పరిసర ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతవరణం మారిపోయింది. కాసేపు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఎదురైంది.



స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక
Follow: expresstelugudaily
బుధవారం । హైదరాబాద్
9.07.2025
epaper.expresstelugudaily.com

# మనిషి అంటే..?

ఒక మట్టి పరిమళం..!
ఒక మానవతా పుష్పం..!

తల్లిదండ్రుల కలలలో
మొలకెత్తిన మొగ్గగా
మనం పుట్టినరోజు..
వారి కళ్లలో విరబూసేది
చిరునవ్వుల చంద్రకాంతులే..!

విద్యార్థిగాజి
విజయ పతాకం
ఎగరేసిన రోజు..
గురువుల గుండెల్లో
పొంగేది ఆనంద మకరందమే..!
అమ్మా నాన్నల కన్నుల్లో
కురిసేది వెన్నెలవర్షపు హర్షధారలే..!

ఉద్యోగదేవత
ఒడిలో చేరిన రోజు..
తల్లిదండ్రుల ఆశలు
మొలకెత్తిన విత్తనాలే...
ఉత్తమ ఉద్యోగి ఆగమనం
సంస్థ యజమానికి
అంబరాన్ని తాకే సంబరమే..!

మూడుముళ్ల
తంతు ముగిసినరోజు..
రెండు కుటుంబాల
గుండెల్లో ప్రతిధ్వనించేది
బంధాలే అనుబంధాలే...
కొత్త జంట హృదయాలలో
మార్మోగేది వసంత రాగాలే...
వికసించేది ప్రేమ పరిమళాలే...!

ఇంట్లో పసిబిడ్డలు
కెవ్వుమని కేక పెట్టినరోజు...
తాతయ్య అమ్మమ్మల
ముఖాల్లో నిండేది హోలి రంగులే...
గుండెల్లో వెలిగేది దీపావళి దివ్వెలే..!

భర్త ప్రమోషన్ అందుకున్న రోజు..
భార్య కల్లో మెరిసిన పట్టుచీర
భర్త బహుమతిగా చేతికందితే
ఆ ఆనందం వర్ణనాతీతమే...!

పదవీవిరమణ రోజు...
తోటి ఉద్యోగులు కన్నీళ్లు కార్చిన
అవి ఉద్యోగి నీతి నిజాయితీకి
స్నేహానికి ప్రశంసల పుష్పార్చనలే..!

నడిరోడ్డులో
నలుగురు నవ్వుతూ
నమస్కరించిన రోజు...మనిషి
గౌరవానికి దక్కు గజారోహణమే..!

ప్రజలు జేజేలు పలికిన రోజు...
చేసిన వాగ్దానాలను
నెరవేర్చిన నేతకు జన్మ ధన్యమే..!

ఒక మనిషి మరణం
శత్రువులకు కన్నీళ్లు తెప్పిస్తే..
అది ఆ మనిషి మానవతా
సౌరభానికి ప్రత్యక్ష సాక్ష్యమే..!

అదే కదా...మనిషిలో
మంచితనం పరిమళించడమంటే..!
అదే కదా మానవతా
సుందరశిల్పమంటే



రచన:
కవిరత్న
సాహిత్యధీర
సహస్రకవి భూషణ్
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్...హైదరాబాద్

# పిచ్చికుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

- ఆత్మార్ గ్రామంలో బాలుడిపై పిచ్చికుక్క దాడి
- విచక్షణా రహితంగా పిచ్చికుక్క కరవడంతో గాయపడ్డ బాలుడు అఖిల్
- కుక్క కాటుకు గురైన 2వ తరగతి చదువుతున్న బాలుడు అఖిల్
- ఇంటి ముందు స్నానం చేస్తుండగా బాలుడిపై దాడి చేసిన పిచ్చికుక్క





**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పాఠశాలకు వెళ్ళడానికి రెడీ అవుతున్న 2వ తరగతి బాలుడిని ఓ పిచ్చి కుక్క విచక్షణా రహితంగా కాటు వేసిన సంఘటన పెద్దేముల్ మండల పరిధిలోని ఆత్మార్ గ్రామంలో ఉదయం సమయంలో చోటు చేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండల పరిధిలోని ఆత్మార్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల శ్రీనివాస్ కుమారుడు అఖిల్ 2వ తరగతి చదువుతున్నాడు. ఇదిలా ఉండగా మంగళవారం ఇంటి ముందు రోడ్డు ప్రక్కన ఇంటి గేట్ సమీపంలో రోజు మాదిరి స్నానం చేసి పాఠశాలకు వెళ్ళడానికి రెడీ అవుతున్న క్రమంలో వేరే గ్రామం నుండి ఆత్మార్ గ్రామంలోకి ప్రవేశించిన ఓ పిచ్చి కుక్క ఒక్కసారిగా విచక్షణ రహితంగా అఖిల్ పై దాడి చేసి బాలుడిని కింద వేసి ఎడమ భుజం దగ్గర,చేతివేళ్ళ దగ్గర విచక్షణా రహితంగా కరిచింది.దీంతో బాలుడు అఖిల్ తీవ్రంగా గాయపడ్డాడు.ఇదిలా ఉండగా అంతకుముందు పిచ్చికుక్క గ్రామంలోకి ప్రవేశించే క్రమంలో గ్రామ సమీపంలోని గేటు వద్ద ఇద్దరు వ్యక్తులపై దాడి చేసి కరవడానికి ప్రయత్నించగా అందులో ఓ వ్యక్తి ఈ పిచ్చి కుక్కను తప్పించబోయి పక్కనే ఉన్న ఓ బురద గుంతలో పడి పోయాడని స్థానికులు తెలిపారు.మరోవైపు ఆ పిచ్చి కుక్కను గ్రామస్తులు వెంబడించగా అది గ్రామస్తుల నుంచి తప్పించుకొని నర్సాపూర్ గ్రామం వైపు వెళ్లినట్లు ఆత్మార్ గ్రామస్తులు తెలిపారు. బాలుడు అఖిల్ పై విచక్షణారహి తంగా పిచ్చికుక్క దాడి చేయడంతో గ్రామస్తులందరూ ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. పిచ్చికుక్క గ్రామంలోకి ప్రవేశించిన తరుణంలో గ్రామస్తులు చిన్నారులని ఎవ్వరిని కూడా బయటకు తిరగనివ్వకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.పిచ్చికుక్క స్వైర విహారంతో గ్రామస్తులందరూ ఒకింత భయాందోళనకు గురయ్యారు.

# సైబర్ నేరాల పై అవగాహన సదస్సు




**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రోజురోజుకీ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు మీ దగ్గరికి వచ్చి నగదును తీసుకొని ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపించాలని కోరితే మీరు చెక్కుల్లో పడినట్లే.. సైబర్ నేరగాళ్లపట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని అల్లాదుర్గం ఏఎస్ఐ గాలయ్య అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐబి చౌరస్తాలో ప్రజలకు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలను సూచించారు. యువకులు ఎక్కువగా మొబైల్ కు ఆకర్షితులై ఉంటారు వారే ఎక్కువ జాగ్రత్తలు వహించాలన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ వస్తే తీయకుడదన్నారు. వరి ధాన్యం అమ్మకం చేస్తున్న రైతన్నలకు దాన్యం అమ్మకం చేసిన డబ్బులు మీ అకౌంట్ లో జమ చేస్తాము. ఓటిపి చెప్పండి అంటూ.. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే ఎవరు కూడా ఓటీపీలు తెలియచేయకూడదని సూచించారు.యువకులు ఈ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి ఎవరు ఇబ్బందుల గురికావద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందజేత

- హైదరాబాద్ నుండి తట్టెపల్లి వరకు బస్సు సౌకర్యం కల్పించాలి



**బంట్వారం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గతంలో హైదరాబాద్ నుండి తట్టెపల్లి వరకు బస్సు సౌకర్యం ఉండేదని, గత సంవత్సరం నుంచి ఈ బస్సును నిలిపివేయడం జరిగిందని, ప్రజలు హైదరాబాద్ వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని,మళ్లీ ఇదే బస్సు ను పునరుద్ధరించాలని తొర్మామిడి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం,అజీమ్,గౌస్, తౌఫిక్,మున్నాభాయ్,వీరేశం ఆనందం,చిన్నా అన్న, సులేమాన్ వేంకటయ్య,సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులారా మీ పిల్లలను జాగ్రత్త

- సిరికొండ నూతన ఎస్ఐగా జె.రామకృష్ణ



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ధర్పల్లిలో విధులు నిర్వహించి సిరికొండకు బదిలీలో భాగంగా రావడం జరిగింది.మొదటిసారిగా మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..తల్లిదండ్రులారా మీ పిల్లలు జాగ్రత్త! తల్లిదండ్రులారా మీ పిల్లలను గమనించండి సాయంత్రం వేళలో బయటకు వెళుతున్న పిల్లలకు,మూడు ప్రశ్నలు వేయండి. ఎక్కడికి వెళుతున్నావు? ఏ పనిమీద వెళు తున్నావు? ఎప్పుడొస్తావ్ ? అని మీ పిల్లలను ప్రశ్నించినట్లయితే పిల్లలు అడ్డదారులకు వెళ్లకుండా మీ పిల్లలను మీరు రక్షించుకునే వారు అవుతారు అని ఎస్ఐ తల్లిదండ్రులకు సూచించారు. మండలంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,కలిసిమెలిసి ఉంటూ చట్టానికి సహకరించాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్, పేకాట పై ప్రత్యేక నిఘా ఉంచామని,ఎవరైనా ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,అట్టి వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# గాజీపూర్ చెన్నకేశవ స్వామి గుడి అభివృద్ధికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

- శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గాజీపూర్ గ్రామస్తులు,మాజీ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి తదితరులు మహేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి దేవాలయం అభివృద్ధి కోసం చేయూతనివ్వాలని కోరారు దీంతో వెంటనే స్పందించిన ఆయన దేవాలయంలో మౌలిక సదుపాయాలకు రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.ఈ నిధులతో ముందుగా దేవాలయ పరిసరాల్లో సిసి రోడ్లు నిర్మించుకోవాలని మహేందర్ రెడ్డి సూచించారు.అలాగే మిగతా అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులు మరో దఫా సమకురుస్తానని హామీ ఇచ్చారు.గతంలో గ్రామ అభివృద్ధికి ఎన్నో నిధులు ఇచ్చామని గుర్తు చేశారు.తాండూర్



ప్రాంత ప్రజల కోసం ఎవరు,ఏది అడిగిన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన బక్క ఇంద్రారెడ్డి కుటుంబానికి మంజూరైన ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం నిధుల చెక్కును మహేందర్ రెడ్డి అందించారు.గతంలో బక్క ఇంద్రారెడ్డి కుమారుడు ధనుష్ రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నేపథ్యంలో ఆయనకు మంజూరైన రూ.40,000 రూపాయల చెక్కును అందించారు.జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# పేకాట ఆడి విలువైన జీవితాలను నాశనం చేసుకోరాదు




- పేకాట ఆడుతూ పట్టుబడ్డ 5 మంది వ్యక్తులు
- పేకాట స్థావరం వద్ద పట్టుబడ్డ రూ.7,230/- రూపాయల నగదు
- కేసు నమోదు..దర్యాప్తు ప్రారంభం
- పెద్దేముల్ మండల ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పేకాట ఆడి విలువైన జీవితాలను నాశనం చేసుకోరాదని పెద్దేముల్ మండల ఎస్ఐ.ప్రశాంత్ వర్ధన్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని గొట్లపల్లి గ్రామంలోని పశువుల పాకలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం పోలీసులు దాడులు నిర్వహించారు.దాడుల్లో 05 మంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వారి నుంచి రూ.7,230/- రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, పోలీసు సిబ్బంది జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు సిపిఐ(ఎం) సంపూర్ణ మద్దతు

- సమ్మెకు మద్దతుగా అన్ని గ్రామాల్లో పట్టణాల్లో పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయండి
- వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం




**వైరా,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నేడు జరిగే దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్మిక సమ్మెకు సిపిఐ(ఎం) (భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు) వైరా డివిజన్ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కార్మిక హక్కుల కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..ఈ సమ్మె నిర్వహించబడుతోందని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."లేబర్ కోడ్ల పేరిట కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎనిమిది గంటల పనిదినాన్ని 10 గంటలకు పెంచే ప్రయత్నాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. ఇది కార్మికుల శ్రమను దోచుకునే చర్య,అందుకే దేశవ్యాప్తంగా జరిగే ఈ సమ్మెలో కార్మికులు,కర్షకులు, రైతు కూలీలు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.పార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో పట్టణాల్లో, పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు అందరూ పాల్గొని ప్రజలను సమీకరించి ప్రదర్శన, ఊరేగింపులు,నిరసనలతో సమ్మెను విజయవంతం చేయాలని కోరారు, సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని,కార్మిక హక్కుల పరిరక్షణకు అడ్డుగా ఉన్న విధానాలను వెంటనే ఉపసంహరించాలన్న డిమాండ్‌ను బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నారు.


# తండాల్లో ఘనంగా సీత్లా భవాని పండుగ



**నర్సింహులపేట,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గిరిజనులు ప్రతి ఏటా పెద్దపుశాల కార్తెలో నిర్వహించుకునే సీత్లాభవాని పండుగను మండలంలోని గాంగ్య తండా,వస్రాం తండ,పాండ్య తండ, బస్తారం తండ,లోక్య తండ, రూప్ల తండ, దాదాపుగా అన్ని తండాలో గిరిజనులు భక్తి శ్రద్ధలతో సీత్లా భవాని పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిరిజనులు ప్రతి ఏటా పెద్దపుశాల కార్తెలో నిర్వహించుకునే సీత్లాభవాని పండుగను ప్రజలు, పశుపక్ష్యాధులు ఆరోగ్యంగా ఉండాలని,పాడి పంటలు సంవృద్ధిగా పండాలని,వర్షాలు కురవాలని గిరిజన మహిళలు, యువతులు సీత్ల భవానీకి దూప దీప నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు గుగులోతు రమేష్ నాయక్, లక్పతి,రాజేందర్,రాజ్ కుమార్, తిరుపతి,రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నేడు పెద్దేముల్ మండలంలోని పలు సబ్ స్టేషన్ ల పరిధిలో గల గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని తాండూరు డివిజన్ విద్యుత్ డీఈ భానుప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.33 కెవి తొర్మామిడి ఫీడర్ పరిధిలో మెయింటెనెన్స్ మరమ్మతుల పనులతో పాటు,అక్కడక్కడ పలు ప్రాంతాల్లో విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత పనులు జరగనున్న నేపథ్యంలో నేడు (మంగళవారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గాజీపూర్, తట్టేపల్లి,ఇందూరు,తొర్మామిడి, బంట్వారం,కల్ ఖోడ 33కేవి సబ్ స్టేషన్ ల పరిధిలలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని అన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని తాండూరు డీఈ భాను ప్రసాద్ కోరారు.


## డాక్రా భవనాలు మంజూరు చేయండి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందజేత



**బంట్వారం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బంట్వారం మండల సమక్య అధ్యక్షురాలు భ్రమరాంబ డాక్రా భవనాలను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మండల పరిధిలోని మొత్తం 19 గ్రామ సంఘాలు ఉన్నప్పటికీ సమావేశాలు జరుపుకోవడానికి సొంత డాక్రా భవనాలు కేవలం 2 గ్రామ సంఘాలకు మాత్రమే ఉన్నాయని,మిగతా 17 గ్రామ సంఘాలకు భవనాలకు లేక అద్దె భవనాలలో సమావేశాలు జరుపుకుంటు ఇబ్బంది పడుతున్నామని అన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేసి భవనాలు నిర్మించే విధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీరమని, కోశాధికారి కంసమ్మ, ఏపిఎం దేవయ్య,సిబ్బంది అరుణ్ కుమార్,లక్ష్మయ్య,తదిదారులు ఉన్నారు.

# హై స్కూల్ ప్రైమరీ స్కూల్ తనిఖీ చేసిన అదన కలెక్టర్ అంకిత్



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మంగళవారం నాడు సిరికొండ మండల కేంద్రంలో హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నిజామాబాద్ అదనపు కలెక్టర్ అంకిత్..మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారా,దుస్తులు పుస్తకాలు, నోట్ బుక్స్, విద్యార్థులకు పంపిణీ చేశారా అని హెడ్మాస్టర్ సతీష్ గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికమైన భోజనం అందించాలి,ప్రభుత్వం ఇచ్చే ఉచిత దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్, విద్యార్థులకు అందించి, మంచి విద్యతో ఉత్తీర్ణత శాతం పెంపొందించి,తల్లిదండ్రులు ప్రభుత్వ బడులకు పంపే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్.రవీందర్ రావు, ఎంపీడీవో మనోహర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ వినీల్, ఎంపీ ఓ.తారాచంద్ నాయక్,ఏపీవో రాజశేఖర్,తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

- తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**బంట్వారం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం బంట్వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజల సమస్యల పరిష్కార సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం ఎంపీడీవో ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచారం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నుర్నంపల్లి నర్సింలు, కావలి శ్రీకాంత్,ఆలంపల్లి శ్రీనివాస్ కార్యకర్తలు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిఎంహెచ్ఓ లలితాదేవి



**బంట్వారం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బంట్వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిఎంహెచ్ఓ లలితా దేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మజీద్ ఖాన్,ల్యాబ్ టెక్నీషియన్ రవి నాయక్,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తప్పు మార్గాలను వదిలి విద్యతో విజయాన్ని సాధిద్దాం

- చదువుతో వెలుగొందుదాం
- జీవితాన్ని సన్మార్గంలో నడిపించుదాం
- తొందరపాటు నిర్ణయాలు కాదు తల్లిదండ్రుల కల నెరవేరుద్దాం
- సిరికొండ ఎస్ఐ జె.రామకృష్ణ






**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** యువత సన్మార్గంలో నడవాలని, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చక్కటి చదువులతో ఉన్నతమైన విద్యను ఎంచుకోవాలని సమాజం ఆకాంక్షిస్తుందని సిరికొండకు నూతనంగా వచ్చిన ఎస్ఐ జె.రామకృష్ణ అన్నారు.ఆయన స్నేహిత ఎక్స్ ప్రెస్ న్యూస్ తో మాట్లాడుతూ..నేటి యువతలో కొందరు ప్రేమ,ధూమపానం, మద్యం,పేకాట,ఆన్లైన్ బెట్టింగ్ వంటి అనవసరమైన విషయాల వైపు ఆకర్షితులవుతూ, తొందరపాటు నిర్ణయాలతో ఆత్మహత్యల వంటి దారుణమైన చర్యలకు పాల్పడుతున్నారు. ఇది కేవలం వ్యక్తిగత నష్టంతోనే కాకుండా,కుటుంబానికి తీరని అన్యాయం చేయడమే అవుతుందని ఎస్ఐ అన్నారు. చదువుతూ వెలుగొందుదాం- జీవితాన్ని సన్మార్గంలో నడిపిద్దాం! యువత చక్కగా చదువుకోవాలి, జీవితంలో రాణించాలి. సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి,అంతేకాదు తమ తల్లిదండ్రులకు కూడా గౌరవం తెచ్చే విధంగా నడుచుకుంటే "ఫలానా వారి కొడుకు లేదా కూతురు" అని పది మందిలో ప్రశంసలు అందుకోవచ్చని అన్నారు.ఇది తల్లిదండ్రులకు ఇంతకంటే గొప్ప బహుమానం మరొకటి ఉండదచ్చని చెప్పవచ్చు అన్నారు. నేటి యువత చదువుకున్నవారైనా, ఆలోచనలు పరిణితి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.తొందరపాటు నిర్ణయాలు కాదు. తల్లిదండ్రుల కలల నెరవేరుద్దాం! ఆత్మహత్యల వంటి తప్పుడు మార్గాలను విడిచి, చక్కటి విద్యను అభ్యసించి, సన్మార్గంలో పయనించడం ద్వారా యువత సమాజంలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.యువతి యువకులు తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉండి, చెడు అలవాటులైన మద్యం, పేకాట, ఆన్లైన్ బెట్టింగ్ వంటి వాటికి బానిసలు కాకుండా చదువుపై శ్రద్ధ చూపాలని అన్నారు.ఉన్నంత ఆశయాలను సాధించే దిశగా అడుగులు వేయాలి,ఇది వారి వ్యక్తిగత విషయం తో పాటు, కుటుంబానికి, సమాజానికి, దేశానికి కూడా గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు.తప్పు మార్గాలను వదిలి విద్యతో విజయాన్ని సాధించాలని, రాష్ట్రంలోనూ నిజామాబాద్ జిల్లాల్లోనూ నియోజకవర్గాల్లోనూ యువత ఈ దిశగా సానుకూలంగా అడుగులు వేస్తే ఎంతో బాగుంటుందని తల్లిదండ్రులు కోరుతున్నారని అన్నారు. చెడు స్నేహాలు, అనవసరమైన ఆలోచనలు,తెలిసి తెలియని విషయాల్లోకి వెళ్లడం వంటివి మానుకొని, మంచి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో ప్రయాణించాలని యువతకు సూచించారు.యువత ఆత్మహత్యల వంటి దారుణాలకు పాల్పడితే అది తల్లిదండ్రులకు తీరని లోటును మిగిల్చడమే కాకుండా,సమాజానికి కూడా చెరగని మచ్చ తెస్తుందని అన్నారు. యువతతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందన్న సత్యాన్ని మనం గమనించాలని అన్నారు. యువత చెడ్డదారులు వీడి, ఉన్నంత ఆశయాలతో ముందడుగు వేయాలని,సమాజంలో నలుగురికి ఆదర్శంగా నిలిచి,చక్కటి ఉద్యోగాలను సాధించి,విద్యతో జీవితాన్ని సుసంపన్నం చేసుకోవాలని,తల్లిదండ్రులకుతో పాటు సమాజం కోరుకుంటుందని అన్నారు. చదువు అనేది కేవలం ఉద్యోగం కోసమే కాదు, సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించడానికి, జీవితంలో స్థిరత్వని పొందడానికి ఒక బలమైన సాధనం యువత అని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గ్రహించి తమ శక్తిని సానుకూల దిశలో ఉపయోగిం చుకుంటే,వారు తమ కుటుంబానికి మాత్రమే కాక, దేశానికి కూడా వెలుగును తెస్తారని అన్నారు.అందుకే యువత చదువుతూ వెలుగొంది సన్మార్గంలో నడవాలని ఎస్ఐ జె.రామకృష్ణ అన్నారు.

# ఐఐటి సీట్ సాధించిన శ్రీ వేద హైస్కూల్ పూర్వ విద్యార్థి

- ఘనంగా సన్మానించిన సామాజిక సేవాకర్త ఎం.ఏ.హఖీమ్,ఎస్ఐ సునీల్ కుమార్
- అభినందనలు తెలిపిన పాఠశాల డైరెక్టర్ తేల్ల రవి



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబ రిచి ఐఐటీలో సీటు సాధించిన శ్రీ వేద హైస్కూల్ పూర్వ విద్యార్థిని మంగళవారం ప్రముఖ సామాజిక సేవ మూర్తి డా.ఎంఏ హకీమ్,స్థానిక ఎస్ఐ సునీల్ కుమార్,పాఠశాల డైరెక్టర్ తేల్ల రవి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియ జేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తేల్ల రవి మాట్లాడుతూ..పోతంగల్ మండలం జల్లాపల్లి గ్రామానికి చెందిన ధరావత్ మమత ఐఐటీలో సీటు సాధించడం గర్వకారణం అన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వేద హైస్కూల్ లో ఆమె నర్సరీ నుంచి పదవ తరగతి వరకు చదువుకొని 10వ తరగతిలో 9.8 గ్రేడింగ్ మార్కులతో మండల స్థాయిలో టాపర్గా నిలిచిందనీ,ఇంటర్ విద్యను హైదరాబాదులోని గురుకుల సిఓఈలో చదువు కున్న మమత ఎంపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 994 మార్కులను సాధించిందనీ ఇటీవల వెలువడిన జేఈఈ మెయిన్స్లో జాతీయస్థాయిలో ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కుల ను సాధించి మధ్యప్రదేశ్లోని ఇండోర్ ఐఐటీలో బీటెక్ సీటు సాధించిందన్నారు. వ్యవసాయ గిరిజన కుటుంబంలో జన్మించిన ధరావత్ మమత జాతీయ స్థాయిలో జేఈఈ మెయిన్స్లో ప్రతిభను కనబరిచి ఐఐటీలో గణితము కంప్యూట ర్ విభాగంలో సీటు రావడం ఇక్కడి ప్రాంత విద్యార్థులకు ఆదర్శప్రాయం అని అన్నారు.మమత ఐఐటీలో సీటు సాధించడం పట్ల శ్రీ వేద హైస్కూల్ కరస్పాండెంట్ తెల్ల అక్షర, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేస్తున్నా మన్నారు.ఈ సందర్భంగా ఎం.ఏ హఖీ మ్,ఎస్ఐ సునీల్ కుమార్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో చదువుకొని జాతీయ స్థాయిలో ఐఐటీలో సీట్ సాధించడం ఆమెలోని ప్రతిభకు నిదర్శనమని అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ధరావత్ మమత మాట్లాడుతూ..పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు అందించిన విద్య, క్రమశిక్షణ వల్ల ఉన్నత స్థితికి చేరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హంగర్గ ఫారం తాజా మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్,జల్లాపల్లి ఫారం తాజా మాజీ సర్పంచ్ షేరు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# విజ్ఞాన చైతన్య ప్రదాత గురువు

(జూలై 10 గురుపౌర్ణమి సందర్భంగా)

గురువు అంటే
త్రిమూర్తి స్వరూపం
అజ్ఞానం నుండి
జ్ఞానంవైపు నడిపించి
జీవితానికి
మీఅర్థం కల్పిస్తాడు
అజ్ఞాన అంధకారం
నశింప చేసి
వెలుగు వైపు
నడిపిస్తాడు

మంచి చెడుల
వివక్షను తెలిపి
బతుకు బండి
నడుపుటకు బాట
చూపి జీవన
సమరంలో సమస్యల
సవాళ్ల పరిష్కార
మార్గదర్శిజి

జీవన విద్యలో
మెలుకువలు చెప్పి
ఆత్మవిశ్వాసాన్ని
పట్టుదలను ప్రేరేపించి
అభ్యుదయ భావాలను
ఆవిష్కరించి
అభివృద్ధికి
దశ దిశ నిర్దేశిస్తాడు

మనిషి జననం
నుండి మరణించే
వరకు ప్రతి విషయంలో
గురువు ఉంటాడు

భారతీయ సంస్కృతిలో
గురువు పరంపరకు
ప్రత్యేకత సంతరించుకుంది
గురువు భగవంతునికి
భక్తునికి మధ్య సంధాన కర్త

అజ్ఞానంగా వున్న మనకు
విజ్ఞానం బోధిస్తాడు
అదమరిచి వున్న
మనకు అర్థశాస్త్రం
బోధిస్తాడు ఆర్థిక
అక్షరాస్యత పరిజ్ఞాన
పరవ్యాప్తి స్పృహను
సృష్టిస్తాడుజి
పౌరశాస్త్రం చరిత్ర
చెప్పి సంస్కృతి
పాలన ధర్మ రక్షణ పట్ల
కార్యోన్ముఖులను చేస్తూ
వెన్నంటి వుండే
కొండంత అండ గురువు

పామరులను
పండితులను చేసే
నిర్మలమైన స్వచ్ఛమైన
ప్రేమాప్యాయతలు
చూపే దైవం గురువు
గురువు విద్యతో పాటు
వినయం విచక్షణ
తాత్వికత తార్కికత
నేర్పిస్తాడుజి

పరిశీలన పరికల్పన
పరిశోధన
వివరణ విశ్లేషణా శక్తి
సామర్థ్యాల
ఉద్దీపనకు
ఉత్ప్రేరకంగా
నిలుస్తాడుజి

చీకట్లను తొలిగించి
వెలుగులు పంచే
దివ్వె గురువు
జీవితానికి గమ్యాన్ని
మార్గనిర్దేశం చేసే
మహర్షి గురువు

ఉన్నత స్థాయిలో
శిష్యుల ప్రగతికి
పాటుపడి
దారి చూపే జ్ఞాన
జ్యోతి గురువు

సమాజంలో అజ్ఞానాన్ని
తరిమివిజ్ఞానాన్ని పెంచి
మంచి తనం పంచి
మేథో సామర్థ్యాలు
పెంచుకొని
భారత దేశ కీర్తి
ప్రతిష్టలు పెంచుదాం

భారతీయ సంస్కృతి
ఆధ్యాత్మికతను
జగతిన చాటుదాం
ఉత్తమ పౌరులుగా
ఎదుగుదాం

ఉజ్వల భవిష్యత్తుతో
విజ్ఞాన భారత్
నిర్మాణ ప్రక్రియలో
భాగస్వాములమై
ప్రగతి శీల ప్రతిభా
ఆవిష్కరణలతో భారత్ ను
విశ్వ గురువు స్థాయికి
చేర్చుదాం

**నేదునూరి కనకయ్య**
1)రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డ్ గ్రహీత
2)ఉత్తమ ఆర్థికవేత్త అవార్డ్ గ్రహీత అధ్యక్షులు
3)తెలంగాణ ఎకనామిక్ ఫోరం
4)తెలంగాణ ఎడుకేషన్ ఫోరం
5)సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
గ్రామం కల్లెపల్లి
మండలం బెజ్జంకి
జిల్లా సిద్దిపేట
9440245771






## ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇందిరమ్మ ఇండ్ల పనులను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్..గ్రామంలో ఎన్ని ప్రొసీడింగులు ఇచ్చారు.ఎంతమంది ఇండ్లు కట్టుకుంటున్నారు.అని సెక్రెటరీను అడిగి తెలుసుకున్నారు. తొందరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.ఇటుక సిమెంటు స్టీల్ గురించి అడిగి తెలుసుకున్నారు. అదన కలెక్టర్ అంకిత్ వెంబడి తహసిల్దార్ ఆర్.రవీందర్ రావు,ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి,ఎంపీఓ తారాచంద్ నాయక్,ఏపీవో రాజశేఖర్, పంచాయతీ సెక్రెటరీ వినీల్, కారోబర్ ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

## హెూతీ 'బి గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి,పేదల పక్షపాతిగా,రైతుల నాయుకుడిగా, సంక్షేమ పాలనకు ప్రతీకగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు.అంతటి మహానాయకుడి జయంతిని పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని హెూతీ (బి) గ్రామంలో వైఎస్సార్ అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..రాజన్న రాజ్యాన్ని మళ్లీ నెలకొల్పాలన్నది తమ సంకల్పమని,బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలు, రైతులకు న్యాయం జరిగే మార్గం వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమాని జోన నరేష్,ఉమా కాంత్ రెడ్డి, అజయ్, లెబ్బీ, బన్నీ, సాలోమన్, సంపత్,స్వరాజ్,దినకర్,వినోద్, తరుణ్, దిలీప్, సునీల్,దీపక్,ప్రభు, టీంకు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి, ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభించాలి

- పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గారికి మెమోరాండం అందజేసిన విద్యార్థి సంఘాలు



**హన్మకొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బాలసముద్రంలో ఉన్న గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి,బాలసముద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్ పునః ప్రారంభించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకి మెమోరాండం అందజేసినట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలోని ఎస్టీ హాస్టల్ లేకపోవడంతో గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని,గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చాలని, స్టేషన్ ఘనపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల నుండి గెజిటెడ్ హెచ్ఎం డిప్యూటేషన్ కోచింగ్ సెంటర్లో పని చేస్తున్నా ప్రిన్సిపాల్ ను తొలగించాలని ఎమ్మెల్యేకి వివరించామని అన్నారు.అదే విధంగా చింతగట్టు, భట్టుపల్లిలో గిరిజన భవనాలు ఖాళీగా ఉన్నాయని,వాటిని వినియోగంలోకి తీసుకొచ్చి గిరిజన కోచింగ్ సెంటర్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటిడిఏ పీఓ,డీటీడీవో గార్లకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.ఆశోకకాలనీలో ఉన్నా ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భవనంలో నాలుగు రూంలు గిరిజన శాఖ కోచింగ్ సెంటర్ అభ్యర్థులు వాడుకోవడంతో విద్యార్థులకు గదులు సరిపడక ఇబ్బందులు పడుతుంటే కూతవేటు దూరంలోని ఉన్న ఐటిడిఏ అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు. గత పన్నెండు సంవత్సరాల నుండి డిప్యూటేషన్ పై ఐటిడిఏ కార్యాలయంలో కోచింగ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యాదాద్రి జోన్ లో పని చేయాల్సిన గెజిటెడ్ హెచ్ఎం భద్రాద్రి జోన్ లో కొద్దిగా పైరవీలు చేసుకోని డిప్యూటేషన్ ఆర్డర్ తీసుకోని పని చేస్తున్నారని గుర్తు చేశారు.హన్మకొండ నగరంలోని చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకు ఎస్టీ పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్లో అడ్మిషన్ ఇవ్వడం లేదని,ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి,ఎస్టీ హాస్టల్ పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్,బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి,గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానోత్ భాస్కర్ నాయక్,వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల, బకాయిలు రూ.200 కోట్లను విడుదల చెయ్యాలి



**సంగారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఎస్సీ,ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల విద్యా సంవత్సరం 2023-24, 2024-25 బకాయిలు రూ.200 కోట్లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్రంలో 210 స్కూళ్లలో చదువుచున్న ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు ప్రభుత్వం 2 ఏండ్లుగా విద్యార్థుల పెండింగ్ ఫీజులను విడుదల చెయ్యాలని మరియు సంగారెడ్డి బైపాస్ డి.ఆర్.డి.ఎ.యందు గల గిరిజన బాలికల హాస్టల్ యందు ఆశ్రమ పాఠశాల ఏర్పాటు గురించి జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలో గల బైపాస్ రోడ్డు డి.ఆర్.డి.ఎ.యందు గల గిరిజన బాలికల హాస్టల్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుచున్న గిరిజన విద్యార్థినులకు దగ్గరలో ఎలాంటి స్కూల్ లేకపోవడంతో 4. కిలోమీటర్ దూరంలో గల పాత బస్టాండ్ జిల్లా పరిషత్ పాఠశాల యందు కాలి నడకన మరియు బస్సులలో ఇబ్బందులను ఎదుర్కొంటు పాఠశాలకు చదువుకోవడానికి రోజు కష్టపడి వెళు తున్నారు.ఇట్టి విద్యార్థునులకు దూర భారం అవుతున్నందున ప్రస్తుతం ఉన్న హాస్టల్లోనే బిల్డింగ్. సౌకర్యం సదుపాయం ఉన్నందున అట్టి హాస్టల్లోనే వారికి ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చెయ్యాలని మంగళవారం నాడు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, రాజు నాయక్, బాబులల్,దుర్వాస్, క్రాంతి, రాజు, నర్సింహాలు పాల్గొన్నారు.